**AWARENESS PROGRAM ON PROTECTION OF ENVIRONMENT**

**FROM PLASTIC SUBSTANCES**

**REPORT**

**Date: 27-09-2019**

On 27-09-2019 Government degree college, Bellampally launched a pamphlet on adverse effects of plastic usage .This program was organized by N.S.S. (National Service Scheme) unit, and distributed 2000 (two thousand) pamphlets to the surrounding people. On this occasion vice-principal Sreelatha has given a message on plastic usage that how plastic items have been polluting our environment, how crop yielding fields are being spoiled by these plastic things, and how it is spoiling ground water restoration. She also instructed that everyone should convert their houses with no plastic and suggested that instead of plastic we can use, paper made items i.e. bags, jute bags etc. It's time to create an environment without plastic. In this program all the staff members and students have participated and made the program a grand success.

1. NSS Programme Officer

2. Eco Club Convener

PRINCIPAL

ఆలోచించండి! చర్చించండి!! ఆచరించండి!!!

# జాతీయ సేవా పథకం (NSS)

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల

బెల్లంపల్లి, జిల్లా : మంచిర్యాల.

# ప్లాస్టిక్ కాలుష్యం

విజ్ఞులైన ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి !

నేటి ఆధునిక సమాజంలో అందం, నాజూకుతనం యొక్క ప్రాముఖ్యత మనందరికి తెలిసిందే! నాజూగ్గా ఉందని చవగ్గా వస్తుందని మహాతేలికని, మడత పెట్టుకోవచ్చని, తెగ మురిసిపోయిన మనిషి ఆ మోజులో మైమరిచిపోయి, ఆ సౌలభ్యంతో తబ్బిబ్బయి నష్టాల సంగతే పట్టించుకోవడం లేదు. భావితరాలకు కలిగే నష్టాలు, కష్టాన్ని పట్టించుకోవడం లేదు. ఆ నిర్లక్ష్యమే ఇపుడు మన కొంపలు ముంచుతుంది. అదే ప్లాస్టిక్ అనే పెనుభూతం మెడ చుట్టు పాము, గుండెల మీద కుంపటి, ఉగ్రవాదాన్ని మించి తీవ్ర సమస్య, అణు విస్పోటనం కన్నా పెను ఉత్పాతం.

వాడేస్తాం, పడేస్తాం ఇంకేదో పడేయడానికి వాడేస్తాం, అలా వాడేస్తూ పడేస్తూ, వాడేస్తూ పడేస్తూ సగటున ప్రతి వ్యక్తి పాలిథిన్ సంచిని చెత్త బుట్టపాలు చేసినా రోజుకు వందకోట్ల మాటే. అవన్నీ ఎక్కడికి వెళ్తాయి? ఏమై పోతాయి? మట్టిలో, నీళ్ళలో, అడవిలో, ఎడారిలో, కొండల్లో, గుట్టల్లో ఎక్కడ పడితే అక్కడ తిష్ట వేస్తున్నాయి. ఆ వర్థ్యం కొండలా పేరుకు పోతుంది. కొండ చిలువలా మానవ జాతిని మింగేస్తుంది. అదిగదిగో.........పాలిథిన్ రాక్షసి.

పాలిథిన్ కవర్లు, మనిషికి మట్టికి మధ్య అడ్డుగోడలా నిలుస్తాయి. వాన నీరు భూమిలో ఇంకిపోకుండా అడ్డుపడతాయి. ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఎంత విస్తారంగా వానలు పడినా, నీటికి కటకటే! పాలిథిన్ కణాలు మట్టిలోని సత్తువనంతా మింగేస్తాయి. బంగారం పండే పొలమైనా దెబ్బకి ఎడారిలా మారాల్సిందే! ఎక్కడికక్కడ పేరుకుపోయిన పాలిథిన్ చెత్తను తరలించే ఓపిక లేక, తరలించడానికి వనరులు లేక చాలా ప్రాంతాల్లో పారిశుద్ధ సిబ్బంది కాల్చి పడేస్తున్నారు. కొండంత చెత్తకు చిన్న అగ్గిపుల్లతో పరిష్కారం అనుకొని మనకు తెలియకుండానే ఆ మంటల్లోంచి అనేక విషవాయువులను వాతావరణంలోకి పంపుతున్నాయి.

ప్లాస్టిక్ కుళ్ళదు, భూమిలో కలిసిపోదు, ఇప్పటికే భూమిపై సముద్రాలలో వాడి పారేసిన ప్లాస్టిక్ వస్తువులు పేరుకుపోయి పర్యావరణాన్ని కలుషితం చేశాయి. వీటితో వన్యప్రాణులు, జలచరాలు, మానవాళి శ్వాసకోశాలు దెబ్బతింటాయి. ప్లాస్టిక్ వల్ల ఏడాదికి లక్షపైగా సముద్రాప్రాణులు, 10 లక్షలకు పైగా పక్షులు చనిపోతున్నాయి. శిథిలమయ్యే లోపల ఒక ప్లాస్టిక్ సంచి అనేక జంతువులను చంపుతుంది. 2015 ఫిబ్రవరి 13న విడుదల చేసిన అంతర్జాతీయ నివేదిక ప్రకారము 192 దేశాలలో ప్రతి ఏడాది 27.5 కోట్ల టన్నుల ప్లాస్టిక్ కాలుష్యం తయారవుతుంది. అందులో 1.27 కోట్ల టన్నులు సముద్రాలకు చేరుతుంది. అధిక జనాభా, అభివృద్ధి కార్యక్రమాలు ప్రధాన కాలుష్య కారణాలని శాస్త్రజ్ఞుల విశ్లేషణ. ఇండోనేషియా, ఫిలిప్పైన్, వియత్నాం, శ్రీలంక ప్లాస్టిక్ వ్యర్థాలను వదులుతున్న దేశాలలో ముందున్నాయి.

ప్రజలు మానసికంగా సిద్ధపడినప్పుడు ప్లాస్టిక్ వస్తువులను నిషేదించవచ్చు. ప్రజాప్రయోజనాలకు ప్లాస్టిక్ వ్యర్థాలు వాడే పరిశ్రమలను అభివృద్ధి చేయాలి. పునరుపయోగ ఉపాయాలు లేనప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలను అధిక ఉష్ణోగ్రతల్లో కాల్చి విద్యుదుత్పత్తి ప్రక్రియలు చేపట్టాలి. అభివృద్ధి చెందిన దేశాలైన స్వీడన్, జర్మనీ, హవాయి దేశాల్లో ఈ పద్ధతి అమలు చేస్తున్నారు. కొన్ని

త్రిప్పిచూడుము....

... ప్లాస్టిక్‌పై అధిక పన్నులు వేస్తూ పునర్వినియోగ వస్తువులపైన రాయితీలను కల్పిస్తూ వినియోగదారులు తమతో సంచులను తెచ్చుకోవడాన్ని ప్రోత్సహిస్తున్నారు.

సమస్య తీవ్రత ప్రజలకు అవగతమైతే పరిష్కారాల ఆచరణ సులభమవుతుంది. ప్లాస్టిక్ వస్తువులు, ఉత్పత్తుల ప్రత్యామ్నాయాలను అలవర్చుకోవాలి. టీ, కాఫీ, పళ్ళరసాలు, శీతల పానియాలను మట్టితో తయారు చేసిన కప్పులు, గ్లాసులు, సీసాలలో వాడకంలోకి తేవాలి. స్ట్రాలు, ప్లాస్టిక్, సీసాలను పూర్తిగా నిషేదించాలి. దీనికి బదులుగా గాజు, కలప, ఉత్పత్తులను ప్రోత్సహించాలి. ప్లాస్టిక్ బదులు ఏ సంచులు, ఏ పెట్టెలు వాడాలో అవగాహన కల్పించాలి. ప్రజలను సమస్యల సృష్టికర్తలు కాకుండా సామాజిక నిర్మాణంలో భాగస్వాములను చేయాలి.

ముఖ్యంగా ప్రభుత్వము, సామాజిక, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో జాతీయ వ్యర్థ పదార్థాల నిర్వహణ విధానం రూపొందించాలి. ప్రజలకు ప్లాస్టిక్ వ్యర్థాల నష్టాలు వివరించాలి. వస్తు వినియోగ నియంత్రణ, వ్యర్థాల సేకరణ, నిర్వహణ–పునరుపయోగం. ఉత్పత్తి–ఉపయోగంలో ప్రజలకు అవగాహన కల్పించాలి. విద్యార్థులకు, యువతకు, గృహిణులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలి. వ్యర్థ నిర్వహణకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు తీసుకోవాలి. నిరుద్యోగ యువతకు, వ్యర్థాలు సేకరించాలి. పొట్ట పోసుకుంటున్న అభాగ్యులకు ఈ రంగంలో ఉపాధి కల్పించాలి. ప్రపంచంలో అమలులో ఉన్న వ్యర్థాల ఉపయోగ పద్ధతులను పాటిస్తూ, మన దేశానికి అనుకూలమైన కొత్త పద్ధతులను పరిశోధించి ఆవిష్కరించాలి. పర్యావరణ, సామాజిక పరివర్తన దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. దీనికి ఆర్థిక, మనస్తత్వ, సామాజిక, ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు, వాణిజ్య వర్గాలు, మానసిక పరివర్తన శాస్త్రాల అంతర్గత అంశాలను పాఠ్యాంశంలో చేర్చాలి. అవగాహన, ప్రచారాలతో సమాచారాన్ని అందించినంత మాత్రాన మానవ మనస్తత్వం మారదని పరిశోధనల్లో తేలింది. మాధ్యమాలు, ప్రచారాలు, సమస్యను ప్రజల దృష్టికి తేగలవు. దృశ్య మాధ్యమాలలో కనిపించే వస్తువులు మన అలవాట్లను ప్రభావితం చేస్తాయి. ప్లాస్టిక్ వస్తువులు కాక ఇతర పర్యావరణ పరిరక్షక పరికరాలు ప్రసార మాధ్యమాలలో విరివిగా కనిపించేటట్టుగా జాగ్రత్తలు తీసుకోవాలి.

## నివారణ మార్గాలు

- ప్రతి ఇంటిని స్వచ్ఛందంగా ఎవరికి వారు "నో పాలిథిన్ హౌజ్" గా మార్చుకోవచ్చు.
- ప్లాస్టిక్ సంచులకు బదులుగా మన్నికలైన, పునరుపయోగించే జనపనార (జ్యూట్ బ్యాగులు) సంచులు, కాగితం సంచులు, బట్ట సంచులు వాడుకోవచ్చు.
- పునరూపయోగ పదార్థాలచే ఆకర్షణీయ డబ్బాలను, పెట్టెలను కప్పులను, సీసాలను తయారు చేసి వాటినే వాడే విధంగా ప్రోత్సహించవచ్చు.
- జీవ శైథిల్య వస్తువులు (మట్టిలో కలిసిపోయేవి) మాత్రమే వాడే విధంగా ప్రజలను చైతన్యపరచాలి.

**ప్రతి ఒక్కరికి ఈ భూమి మీద మెరుగైన జీవితాన్ని అందించడానికి జీవవనరుల సంరక్షణ మరియు జీవ వైవిధ్య సంరక్షణ చర్యలు పాటిస్తానని, భావి తరాలకు మెరుగైన జీవితాన్ని అందించడానికి తోడ్పడతానని ప్రతిజ్ఞ చేయాల్సిన సమయం ఆసన్నమైనదని భావిస్తూ....**

**మీ**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల, NSS**

**బెల్లంపల్లి, జిల్లా : మంచిర్యాల.**

Scanned by CamScanner

**PHOTOES**





# PRESS CLIPPINGS

## ప్లాస్టిక్‌ను నిషేధించాలి

**బెల్లంపల్లి టౌన్:** దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత అన్నారు. శుక్రవారం కళాశాలలో ప్లాస్టిక్‌ను నివారించాలనే కరపత్రాలను విడుదల చేశారు. ప్లాస్టిక్ సంచులకు బదులు జనపనార కాగితం, బట్ట సంచులను వినియోగించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గజెల్లి మోహన్, లెక్చరర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ మంచిర్యాల
Sat, 28 September 2
https://epaper.ntne

## ప్లాస్టిక్‌తో అనర్థం

**బెల్లంపల్లి, వెలుగు:** పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌వాడకాన్ని నిలిపేయాలని బెల్లంపల్లి డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత కోరారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. లైబ్రేరియన్‌రాధిక, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గజెల్లి మోహన్ పాల్గొన్నారు.

V6 వెలుగు Sat, 28 September 2019
https://epaper.v6velugu.com

# కళాశాలలో ప్లాస్టిక్ నివారణ కరపత్రాల విడుదల

బెల్లంపల్లిటౌన్, సెప్టెంబరు 27: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణపై కరపత్రాలను వైస్ ప్రిన్సిపల్ శ్రీలత అధ్యాప కులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణం దెబ్బతింటుం దన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు.

ప్లాస్టిక్ వాడ కం వల్ల కలిగే నష్టాలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ రాధిక, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి గజెల్లి మోహన్, అధ్యాపకులుకాంపెల్లి శంకర్, డాక్టర్ ఏకాంబరం, తిరుపతి, ప్రభాకర్, మధవ కృష్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 28 September 2
https://epaper.andh

## AWARENESS PROGRAM ON PROTECTION OF ENVIRONMENT FROM PLASTIC SUBSTANCES

## REPORT

**Date: 27-09-2019**

On 27-09-2019 Government degree college, Bellampally launched a pamphlet on adverse effects of plastic usage .This program was organized by N.S.S. (National Service Scheme) unit, and distributed 2000 (two thousand) pamphlets to the surrounding people. On this occasion vice-principal Sreelatha has given a message on plastic usage that how plastic items have been polluting our environment, how crop yielding fields are being spoiled by these plastic things, and how it is spoiling ground water restoration. She also instructed that everyone should convert their houses with no plastic and suggested that instead of plastic we can use, paper made items i.e. bags, jute bags etc. It's time to create an environment without plastic. In this program all the staff members and students have participated and made the program a grand success.

1. NSS Programme Officer

2. Eco Club Convener

PRINCIPAL
Govt. Degree College
Bellampalli-504 2__.
Dist. Mancherial (T.S)